

Azadi Ka Amrit Mahotsav
Goverment Of India
FIT INDIA
Government of India
Ministry of Youth Affairs and Sports
Nehru Yuva Kendra : Vijayawada (Krishna Dist.)
BLOCK LEVEL SPORTS AND GAMES MEET
A.G. & S.G.S. COLLEGE CAMPUS - VUYYURU
DATE : 28-12-2021 TO 29-12-2021
MAHILA SPOORTHI WELFARE SOCIETY
VUYYURU
Affiliated to Nehru Yuva Kendra, Vijayawada


Azadi Ka Amrit Mahotsav
Government Of India
FIT INDIA
Government of India
Ministry of Youth Affairs and Sports






FIT INDIA
Ministry of Youth Affairs and Sports
Nehru Yuva Kendra : Vijayawada (Krishna Dist.)
VUYYURU



# ఆరోగ్యానికి క్రీడలు దోహదం

**ఉయ్యూరు, న్యూస్‌టుడే:** యువత క్రీడల్లో మరింత ప్రతిభాపాటవాల్ని చూపాలని, ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ముఖ్యమని ఏజీఎస్‌జీఎస్ కళాశాల ప్రిన్సిపల్ కె.సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నేతృత్వంలో నిర్వహించిన బ్లాక్‌లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అతిథులు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మహిళా స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు పి.భువనేశ్వరిదేవి ఆయా పోటీలను పర్యవేక్షించారు. జూనియర్ కళాశాల డైరెక్టరు జీజేపీ వినయ్ కుమార్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి రామ్‌ప్రసాద్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి ఎస్.రాము, వినోద్‌కుమార్‌లు పాల్గొన్నారు.

● బాలికల విభాగంలో వాలీబాల్‌లో ఏజీఎస్‌జీఎస్ కళాశాల, షటిల్ బ్యాడ్మింటన్‌లో ఎస్‌డీ ఫాతిమా ప్రథమ, జె.సుజిత ద్వితీయ స్థానాలు సాధించారు. షాట్‌పుట్‌లో ఎం.వీరకుమారి, డి.విజయలక్ష్మిలు ప్రథమ, ద్వితీయ, 100 మీటర్ల పరుగులో జె.సుజిత, ఫాతిమాలు ప్రథమ, ద్వితీయ, 200 మీటర్ల పరుగులో బిందులత, సుజితలు ప్రథమ, ద్వితీయ, బాలుర వాలీబాల్‌లో ఎ.గఫార్ జట్టు ప్రథమ, వి.సుమంత్ జట్టు ద్వితీయ, షటిల్‌లో డి.రాహుల్, డి.సాయిలు ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందారు.



ఆటల పోటీల విజేతలతో అతిథులు ప్రిన్సిపల్ సత్యనారాయణ, స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు భువనేశ్వరిదేవి, రామ్‌ప్రసాద్ తదితరులు

# యువత అన్నిరంగాల్లో రాణించాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న భువనేశ్వరీదేవి

ఉయ్యూరు, డిసెంబరు 28 : నేటి పోటీ ప్రపంచంలో యువత విద్యతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లో రాణించి పేరు ప్రఖ్యాతులు గడించాలని మహిళా స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు వడమట భువనేశ్వరీదేవి అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్రం, మహిళా స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏజీఅండ్ ఎస్జీఎస్ కళాశాల ఆవరణలో మంగళవారం బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించి విజేత లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నెహ్రూ యువకేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ సుంకర రాము మాట్లాడుతూ యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ నెహ్రూ యువకేంద్రం ద్వారా జిల్లాలో యువత కు అందిస్తున్న కార్యక్రమాలను తెలియజేశారు. విద్యతోపాటు క్రీడలు ఇతర రంగాలకు విద్యార్థులు, విద్యా సంస్థలు, తల్లిదండ్రులు సముచిత ప్రాధాన్యత నిచ్చి అన్నిరంగాల్లో నిష్ణాతులుగా ఎదగాలని భువనేశ్వరీదేవి ఆకాంక్షించారు. ఏజీఅండ్ఎస్జీఎస్ యాజమాన్యం ప్రాధాన్యత క్రీడలకు నిచ్చి ప్రోత్సహించడం ద్వారా ఎందరో విద్యార్థులు క్రీడాకారులుగా తీర్చిదిద్దామని కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ, భౌతిక శాస్త్ర విశ్రాంత అధ్యాపకుడు ఉప్పాల రాంప్రసాద్ అన్నారు. స్కై ఆర్గనైజేషన్ వినోద్ కుమార్, వ్యాయామ అధ్యాపకుడు చంద్రబాబు పాల్గొని పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

# ...నేయస్వామి ఆలయంలో ఏలూరు జడ్జి పూజలు